40 నెలల్లో 800 మెగావాట్ల
పవర్ ప్లాంట్ పూర్తవ్వాలి

- సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్

ఒప్పందం చేసుకున్న సీఎండీ ఎన్ బలరామ్

శ్రీరాంపూర్/జైపూర్, మార్చి 11 : జైపూర్‌లోని 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా, సోమవారం సాయంత్రం నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం సాయంత్రం హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరామ్‌తో పాటు డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణరావు, డైరెక్టర్(ఆపరేషన్స్), ఎల్‌వీ సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)ఎస్‌డీ సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బీహెచ్ఈఎల్ నుంచి జనరల్ మేనేజర్ పార్థసారథి దాస్, జీఎం జోగేష్ గులాటి, పాల్గొన్నారు. సందర్భంగా సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ గరిష్ఠంగా నాలుగేళ్లలో ప్లాంట్ పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ, సింగరేణి పవర్ ప్లాంట్ అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. కాగా, ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో రూ.300 కోట్ల ఆదాయం సమకూరే అవకాశమున్నది.

డోర్లి 2 ఓసీపీ గనిని సందర్శించిన అధికారులు

రెబ్బెన, మార్చి 11: బెల్లంపల్లి ఏరియాలో యూతపడిన డోర్లి 2 ఓసీపీ గనిని మంగళవారం సందీప్ ఎస్ పరాంజపే (ఓఎస్‌డీ, కోల్ కంట్రోల్ ఆఫీస్ నాగ్‌పూర్), డీవీ సుబ్రమణ్యం (ఓఎస్‌డీ, కోల్ కంట్రోల్ ఆఫీస్ కొత్తగూడెం) సందర్శించినట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. మూతపడిన గని పరిసర ప్రాంతాల్లో చేపట్టిన పర్యావరణ పనులు పరిశీలించారు. ముందుగా గోలేటి జీఎం కార్యాలయంలో ఏరియా పర్యటనకు వచ్చిన అధికారులు ఏరియా స్థితిగతులు, చేపడుతున్న చర్యలు తదితర అంశాలు ఏరియా అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి జీఎం మచ్చగిరి నరేందర్, ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, ఏరియా సర్వే అధికారి అప్సర్ పాషా, కార్పొరేట్ డీవైఎస్ఎస్‌వో శేఖర్, అదనపు మేనేజర్లు తిరుపతి, బాబ్జి, డోర్లి 2 ఓసీపీ మేనేజర్ మహేశ్, ఎన్విరాన్‌మెంట్ అధికారి హరీశ్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఎస్టేట్ అధికారి రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

తిర్యాణి, మార్చి 11: తిర్యాణి మండల నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయీబ్రాహ్మణ కార్యవర్గ సభ్యుడు కల్యాణపు తిరుపతి తెలిపారు. మండల గౌరవాధ్యక్షులుగా కొదురుపాక శంకర్, లచ్చయ్య, మండలాధ్యక్షుడిగా కల్యాణపు అంజయ్య, ఉపాధ్యక్షులుగా కొదురుపాక శ్రీనివాస్, జూజూరి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా కల్యాణపు దామోదర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొదురుపాక పవన్, ప్రచార కార్యదర్శిగా కల్యాణపు మనోహర్ తోపాటు మరో ఐదుగురు సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కొదురుపాక ఇస్తారి, కోశాధికారి సంతోశ్ హాజరైనట్లు తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవాలు

రామకృష్ణాపూర్ : మహిళలను సన్మానిస్తున్న కమిషనర్ రాజు

మంచిర్యాల అర్బన్, మార్చి 11: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ (టీపీఏ) ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (ప్రైమరీ బ్లాక్)లో మంగళవారం మహిళా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ మహిళా సైకాలజిస్టులను సభ్యులు శాలువాతో సన్మానించి బహుమతులు అందించారు. జిల్లా అధ్యక్షుడు అడ్వొకేట్ అండ్ సైకాలజిస్ట్ రంగు వేణు కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఇంట్లో మహిళ అభివృద్ధి చెందితేనే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, తద్వారా సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు. ఇక్కడ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుమన చైతన్య, అసోసియేషన్ సభ్యురాలు అండ్ పోష్‌యాక్ట్ 2013 ఎల్‌సీసీ చైర్‌పర్సన్ తాళ్లపల్లి కవిత, ఉపాధ్యక్షులు మొగిలి, జాయింట్ సెక్రటరీ సృజన, సలహాదారు గుండేటి యోగీశ్వర్, సభ్యులు నాగరాజ్, దీప్తికిరణ్ తదితరులున్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 11: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని బాల రక్షక భవన్‌లో మూడేళ్లుగా విధులు నిర్వహిస్తున్న సావిత్రిని డీసీపీవో బూర్ల మహేశ్ సిబ్బందితో కలిసి శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఇక్కడ బాలరక్ష భవన్ సిబ్బంది శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, బాల ప్రవీణ్ కుమార్, చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, నసీర్ ఉస్మాన్, నవీన్, ఝాన్సీరాణి ఉన్నారు.

మంచిర్యాల అర్బన్ : మహిళలను శాలువాతో సన్మానిస్తున్న టీపీఏ సభ్యులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్: సావిత్రిని సన్మానిస్తున్న డీసీపీవో బూర్ల మహేశ్

రామకృష్ణాపూర్, మార్చి 11: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని రామకృష్ణాపూర్ సింగరేణి ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మహిళలను కమిషనర్ రాజు సత్కరించారు. పట్టణంలోని మహిళలకు పలురకాల పాటలు, ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి కమిషనర్ రాజు, రెండో ఠాణా ఎస్ఐ లలిత చేతుల మీదుగా బహుమతులు అందించారు. అనంతరం మహిళలను శాలువాలు కప్పి సత్కరించారు. ఇక్కడ డిప్యూటీ ఇంజినీర్ సుమతి, మందమర్రి అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ మానస, మహిళలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మొరాయించిన 108

అంబులెన్స్‌ను నెట్టుతున్న సెక్యూరిటీ సిబ్బంది

మందమర్రి, మార్చి 11 : ప్రాణాపాయ స్థితిలోనున్న వారిని హాస్పిటల్‌కు చేర్చాల్సిన 108 అంబులెన్స్ మొరాయించింది. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి కేటాయించిన 108 అంబులెన్స్‌ను స్థానిక సింగరేణి సెక్యూరిటీ కార్యాలయంలో అందుబాటులో ఉంచుతారు. మంగళవారం రాత్రి అంబులెన్స్‌ను స్టార్ట్ చేస్తే కాలేదు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది సాయంతో నెట్టి స్టార్ట్ చేయాల్సి వచ్చింది. ఆపద సమయంలో ఎక్కడి నుంచి ఫోన్‌కాల్ వచ్చినా అక్కడకు చేరుకోవాల్సిన అంబులెన్స్ సమయానికి స్టార్ట్ కాకపోవడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి అంబులెన్స్‌కు మరమ్మతులేమైనా ఉంటే చేయించి కండీషన్‌లో ఉంచాలని వారు కోరుతున్నారు.

మద్యం మత్తులో మహిళ పై గొడ్డలితో దాడి

- నిందితుడు రిమాండ్‌కు తరలింపు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ శశిధర్ రెడ్డి

మందమర్రి, మార్చి 11: తాగునీరు ఇవ్వలేదనే సాకుతో మద్యం మత్తులో కందుల కుమార్ అనే వ్యక్తి పొగిడి రాంబాయి అనే మహిళపై గొడ్డలితో దాడి చేశా డు. ఈ మేరకు మంగళవారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శశిధర్ రెడ్డి వివరాలు తెలియజేశా రు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో గల పాత సీఎస్పీ రోడ్డులో నివాసమున్న కందుల కుమార్ కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యం బారిన పడ్డాడు. అప్ప టి నుంచి ఆర్కే-5 ఏరియా నస్పూర్ కాలనీకి కుటుంబంతో సహా వెళ్లి అక్కడే ఉంటున్నాడు. నాలుగు రోజుల క్రితం పాత సీఎస్పీ రోడ్డులోని తన తల్లి ఇంటికి వచ్చాడు. ఇక్కడే మద్యం తాగుతూ ఉంటున్నాడు. సోమవారం రాత్రి సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో అతిగా మద్యం తాగి సమీపంలోని రాంబాయి ఇంటికి వెళ్లి తాగేందుకు నీరు కావాలని అడగగా, రాంబాయి కుమారుడు రవికుమార్ ఇవ్వగా తాగి వెళ్లిపోయాడు. మళ్లీ కొంచెం సేపటికి వచ్చి నీరు కావాలని అడగగా రాంబాయి నీళ్లులేవని సమాధానం చెబుతూ ఖాళీ బిందెను చూపించింది. దీంతో కావాలనే నీరు ఇవ్వడం లేదని గొడ్డలి తీసుకుని వచ్చి దాడికి తెగపడ్డాడు. రవికుమార్ బయటకు వచ్చే లోపల కుమార్ పరారయ్యాడు. రవికుమార్ సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి రాంబాయిని మంచిర్యాల దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్‌కు తరలించారు. రవికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని మంగళవారం జాతీయ రహదారి టోల్ గేట్ వద్ద అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించినట్లు సీఐ తెలిపారు.

ఎస్టీపీపీకి మరో అవార్డు

గోవాలో అవార్డు అందుకుంటున్న ఎస్టీపీపీ డీజీఎం మహేందర్

జైపూర్, మార్చి 11 : మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి విద్యుత్ కేంద్రాన్ని మరో అవార్డు వరించింది. సోమవారం గోవాలో మిషన్ఎనర్జీ ఫౌండేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో ఎస్టీపీపీ తరపున డీజీఎం మహేందర్ ఈ అవార్డును అందుకున్నారు. నెట్ హీట్ రేట్ తగ్గించడం అనే కేటగిరీలో 1000 మెగావాట్స్.. ఆ పైన థర్మల్ పవర్‌ప్లాంట్లలో ఎస్టీపీపీకి 'బెస్ట్ ఎనర్జీ ఎఫిషియెంట్ ప్లాంట్-2025' అవార్డు లభించింది.

గని ప్రమాదంలో కార్మికుడికి గాయాలు

మందమర్రి, మార్చి 11: సింగరేణి మందమర్రి ఏరియాలోని కేకే 5గనిలో మంగళవారం మొదటి షిఫ్టులో జరిగిన ప్రమాదంలో శివసాయి అనే బదిలీ కార్మికుడికి గాయాలయ్యాయి. తోటి కార్మికుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి, కేకే 5గనిలోని భూగర్భంలో బొగ్గును వెలికి తీసుకొని వచ్చేందుకు వినియోగించే టబ్బులు కింద పడగా వాటిని లేపుతూ సరిచేసే సమయంలో శివసాయి చెయ్యి టబ్బు కింద పడడంతో ఉంగరం వేలు తెగిపోయింది. తీవ్ర రక్తస్రావం కావడంతో బాధితుడిని తోటి కార్మికులు పైకి తీసుకువచ్చి రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఏరియా దవాఖానకు తరలించారు.

పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కాసిపేట, మార్చి 11 : ఇంటర్ పరీక్షలు సజావుగా సాగేందుకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి సూచించారు. మంగళవారం కాసిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కాసిపేట ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి సందర్శించారు. పరీక్షా కేంద్రం వద్ద ఇతరులు ఉండకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సింగరేణి కంపెనీ లెవెల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

సీసీసీ నస్పూర్, మార్చి 11: సింగరేణి కంపెనీ లెవెల్ క్రికెట్ పోటీలు శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సింగరేణి సంస్థలోని 11 ఏరియాల ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు క్రికెట్ టోర్నమెంట్‌కు హాజరయ్యారు. శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు, కేంద్ర డిప్యూటీ కార్యదర్శి గరిగె స్వామి, సింగరేణి ఎస్ అండ్‌పీసీ అధికారులు క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలు ప్రారంభించారు. ఇక్కడ సింగరేణి ఎస్అండ్‌సీపీ అధికారులు, యూనియన్ నాయకులు, క్రీడాకారులున్నారు.

ఆర్థిక సహాయం అందజేత

మంచిర్యాల అర్బన్, మార్చి 11: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆనంద నిలయానికి ఎన్ఆర్ఐ మంగళవారం రూ.20 వేలు ఆర్థిక సాయం అందించాడు. పట్టణంలోని గౌతమినగర్‌కు చెందిన వై నరేందర్ రావు కుమారుడు సాయిశరత్ అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. అతడికి వచ్చిన మొదటి నెల జీతభత్యాన్ని అనాథ పిల్లలు, వృద్ధుల నిర్వహణ కోసం అందజేసినట్లు మంచిర్యాల జిల్లా కోశాధికారి సత్యపాల్ రెడ్డి తెలిపారు.

కనీసం వంద మంది కూలీలకు పని కల్పించాలి

కాగజ్‌నగర్, మార్చి 11: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఉపాధి కూలీలకు ప్రతి పంచాయతీలో కనీసం వందమంది కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీవో రమేశ్ అన్నారు. కాగజ్‌నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో బుచ్చన్న, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లలో మహిళలకు ఉప కోటా వర్తింపజేయాలి

మంచిర్యాల (ఏసీ సీ), మార్చి11 : మ హిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉప కోటా ప్రకటించాలని కోరుతూ కలెక్టరేట్ సూపరింటెండెంట్ సంతోష్‌కు మంగళవారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నేతలు వినతి పత్రం సమర్పించారు. దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉంటే, అందులో సగం బీసీ మహిళలేనని, వారికి రాజకీయాల్లో సముచిత స్థానం దక్కలేదని అన్నారు. త్వరలో కేంద్రం 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడతామని పేర్కొంటోందని, అందులో బీసీ మహిళలకు తగిన శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డి మాండ్ చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బి ల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు వాటా ప్రకటించాలని డి మాండ్ చేశారు. లేని పక్షంలో మహిళా సమాజం ముందు బీజేపీని దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో స మితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, శాఖ పూరి భీమ్సేన్, అంకం సతీశ్, పంపరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

డంప్‌యార్డును తొలగించాలని జీఎంకు వినతి

సీసీసీ నస్పూర్, మార్చి 11: సీసీసీ టౌన్‌షిప్‌లో నివాసాల మధ్య ఉన్న డంప్‌యార్డును తొలగించాలని సింగరేణి ఉద్యోగులు, నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డంపుయార్డు నుంచి వచ్చే దుర్గంధం, తీవ్రమైన పొగ వల్ల పిల్లలు, వృద్ధులు శ్వాసకోస వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. ఇక్కడి డంపుయార్డులో మంటలు చెలరేగుతుండడంతో ఆర్‌కే-5కాలనీ, టీచర్స్ కాలనీ, సీసీసీ టౌన్‌షిప్, శ్రీరాంపూర్‌కాలనీ, నస్పూర్ కాలనీ, బంగ్లాస్ ఏరియా, డీటైప్ క్వార్టర్లు, తదితర ప్రాంతాల్లో దట్టమైన పొగ ఇళ్లలోకి చేరి అస్వస్థతకు గురవుతున్నారని, దాదాపు 10 కిలోమీటర్ల వరకు పొగ ప్రభావం కొనసాగుతుందన్నారు. వెంటనే డంపుయార్డును ఇక్కడి నుంచి తొలగించాలని వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, నూకల రమేశ్, గోళ్ల నాగర్జున, పలువురు సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

ఓసీపీలతో వ్యవసాయ భూముల విధ్వంసం

శ్రీరాంపూర్, మార్చి 11 : ఓసీపీలతో తెలంగాణ ప్రాంతంలోని పచ్చని వ్యవసాయ భూములు విధ్వంసం అవుతున్నాయని, భూగర్భ గనులు ఏర్పాటు చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం (టీఎస్‌యూఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు సమ్ము రాజయ్య పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఎస్సార్పీ 3 గనిపై కార్మికులతో కలిసి మాటా ముచ్చట నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బొగ్గు గనులను ఓపెన్ కాస్టుల పేరుతో తెలంగాణ భూములను బొందల గడ్డలుగా మారుస్తున్నారన్నారు. కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం కు ట్రలు చేస్తుందని ఆరోపించారు. ఉద్యోగులు సింగరేణి సంస్థను కాపాడుకొనేందుకు గెలిచిన సంఘాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జైపాల్ సింగ్, రామగుండం కార్యదర్శి పోగుల శేఖర్, శ్రీరాంపూర్ డివిజన్ కార్యదర్శి గుంపుల సారయ్య, నాయకులు పురంశెట్టి శ్రీధర్ ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

దండేపల్లి, మార్చి11: బ్యాంకు ఖాతాదారుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన సోగాల శ్రీనివాస్ యూనియన్ బ్యాంకు ఖాతాదారుడు బ్యాంకులో ఇన్సూరెన్స్ చేయించుకున్నాడు. ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించగా రూ.2లక్షల చెక్కును బ్యాంకు అధికారులు కుటుంబ సభ్యులకు అందించారు.

బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభ

బెల్లంపల్లి, మార్చి 11 : నస్పూర్ సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాడీ బిల్డింగ్ పోటీల్లో బెల్లంపల్లి క్రీడాకారులు పతకాలు సాధించారు. 80 కిలోల విభాగంలో జీ లక్ష్మణ్ బంగారు పతకం, 55 కిలోల విభాగంలో కే రేవంత్ బంగారు పతకం, 55 కిలోల విభాగంలో జీ రవి నాలుగో స్థానం కైవసం చేసుకున్నారు. వీరితో పాటుగా మహేశ్, ఎం రోహిత్, హుమాయిన్లు పలు విభాగాల్లో పతకాలు సాధించారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

VEHICLE FOR SALE
★Vehicle for Auction: On where conditions Maruthi DZIRE VXI BS VI, Veh No: TS19F1367, Contact: INDUSIND Bank Ltd. MNCL. Cell: 87901 48866.
NTK-0000

VEHICLE FOR SALE
★Vehicle for Auction: On where conditions Maruthi BALENO ZETA BS VI, Veh No: TS19H9259, Contact: INDUSIND Bank Ltd. MNCL. Cell: 99593 40936.
NTK-0000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కొత్త బ్రేకర్

రెబ్బెన, మార్చి 11: విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫర చేయడం కోసమే కొత్త బ్రేకర్ ప్రారంభించామని విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ జిల్లా ఎస్ఈ రాథోడ్ శేషారావు పేర్కొన్నారు. రెబ్బెన మండలం నంబాల సబ్‌స్టేషన్‌లో మంగళవారం తక్కలపల్లి ఫీడర్‌కు కొత్త బ్రేకర్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఈఈ బీ వీరేష, ఏడీఈ ఫిరోజ్‌ఖాన్, సంతోశ్, రెబ్బెన ఏఈ ఇమ్రాన్, విద్యుత్ సిబ్బంది రైస్, సురేశ్, హరీశ్, సత్తయ్య, నసీరుద్దీన్, మధు తోపాటు పలువురు ఉన్నారు.

సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్ల పెంపునకు కృషి

సీసీసీ నస్పూర్, మార్చి 11: సింగరేణిలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికుల పింఛన్ల పెంపునకు కృషి చేస్తానని బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి జాతీయ సేఫ్టీ ఆన్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం సింగరేణి పెన్షనర్స్ అసోసియేషన్ బీఎంఎస్ ఆధ్వర్యంలో నస్పూర్‌కాలనీలో శ్రీరాంపూర్ ఏరియా విస్తృత స్థాయి పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ పొందిన ప్రతి కార్మికుడికీ రూ.5వేలకు తగ్గకుండా పింఛన్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు సీనియర్ రిటైర్డ్ కార్మికులను ఆయన సన్మానించారు. సమావేశంలో నాయకులు కమలాకర్, శ్రీమండ రమాకాంత్, కాశెట్టి నాగేశ్వర్‌రావు, లక్కర్సు ఆగయ్య, పోచంపల్లి భీమయ్య, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

వాంకిడి, మార్చి 11: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఎస్ఐ ప్రశాంత్ అన్నారు. పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్ ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు పర్యవేక్షణలో మండలంలోని సవాతి గ్రామంలో మంగళవారం వాలీబాల్ కిట్‌ను ఎస్ఐ గ్రామ యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మాజీ సర్పంచ్, గ్రామ పట్టేల్ గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- జీఎం శ్రీనివాస్
- గుర్తింపు సంఘంతో స్ట్రక్చర్ సమావేశం

మాట్లాడుతున్న శ్రీరాంపూర్ జీఎం ఎం శ్రీనివాస్

సీసీసీ నస్పూర్, మార్చి 11: సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్‌లోని సమావేశ మందిరంలో సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులతో స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్లతో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గుర్తింపు సంఘం తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఆయా విభాగాల అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని జీఎం హామీ ఇచ్చారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఎస్ఆర్‌పీ, ఐకే ఓసీపీల పీవోలు శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎంలు బీభత్స, కుర్మ రాజేందర్, ఏరియా ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, డీజీఎం పర్సనల్ అరవిందరావు, సివిల్ డీజీఎం ఆనంద్‌కుమార్, వర్క్‌షాప్ డీజీఎం రవీందర్, ఏజెంట్లు శ్రీధర్, వెంకటేశ్వర్లు, డీవైసీఎంవో డాక్టర్ రమేశ్‌బాబు, ఏరియా స్టోర్స్ డీజీఎం మల్లయ్య, డీవైపీఎం దేవేందర్‌రెడ్డి, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, నాయకులు మోత్కూరి కొమురయ్య, కొట్టె కిషన్ రావు, ప్రసాద్‌రెడ్డి, నర్సయ్య, రాంచందర్ పాల్గొన్నారు.

పెళ్లి ఇష్టంలేక యువతి ఆత్మహత్య

సౌమ్య (ఫైల్)

సీసీసీ నస్పూర్, మా ర్చి 11: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే-6 కొత్తరోడ్డు ప్రాంతానికి చెందిన యువతి మెరుగు సౌమ్య(22) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ కథనం ప్రకారం, సౌమ్య తన తల్లి కీర్తనతో కలిసి లక్ష్మీనగర్ ప్రాంతంలో నివాసముంటోంది. డిగ్రీ పూర్తి అయిన తర్వాత ఆమె సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. చిన్నతనంలోనే తండ్రి చనిపోగా, ఒక సోదరి వివాహమై హైదరాబాద్‌లో నివసిస్తోంది. సౌమ్యకు పెళ్లి చేయాలని ఆమె తల్లి నిర్ణయించి, సంబంధాలు చూస్తున్నది. పెళ్లి చేసుకోవడం ఇష్టంలేని సౌమ్య సోమవారం సాయంత్రం తల్లి కీర్తన కూరగాయల కోసం మార్కెట్‌కు వెళ్లిన సమయంలో చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తనకు పెళ్లి అంటే ఇష్టం లేదని, 'సారీ మమ్మీ, సారీ డాడీ' అని సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు ఒడిగట్టింది. మార్కెట్ నుంచి వచ్చిన తల్లి కూతురిని చూసి బోరున విలపించింది. మృతురాలు తల్లి కీర్తన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

తండ్రి మందలించారని విద్యార్థి ..

బెల్లంపల్లి మార్చి 11 : మండలంలోని పెరిక పల్లి గ్రామానికి చెందిన ఇంటర్ రెండో సంవత్సర విద్యార్థి మోట పలుకుల మనోజ్ కుమార్ (18) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాళ్లగురిజాల ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం, పరీక్షల వేళ మనోజ్‌కుమార్ సెల్‌ఫోన్‌తో ఆడుతుండగా తండ్రి స్వామి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురై క్షణికావేశంలో నాలుగు రోజుల కిందట ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే ప్రభు త్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మనోజ్ తండ్రి స్వామి ఆటోడ్రైవర్‌గా పనిచేస్తుండగా, తల్లి సునీత గ్రామంలో కూలీగా పనిచేస్తున్నది.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

జన్నారం, మార్చి11: మండల కేంద్రంలోని మండల పరిసత్ కార్యాయంలో 97 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 11: జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పంచాయతీ, హౌసింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నెలాఖరులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళికతో నిరంతరం తాగునీరు అందించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. వేసవిలో పంచాయతీల పరిధిలోని నర్సరీల్లో మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి దారించాలన్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీల పరిధిలో వంద శాతం ఆస్తి పన్నులు వసూలు చేయాలని తెలిపారు.

టాలెంట్ టెస్టుల నిర్వహణ అభినందనీయం

విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జిల్లాలోని పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్టుల ఫలితాలను మంగళవారం ఆయన కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఇక్కడ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వసాకే సాయి కుమార్, చాపిలే సాయి కృష్ణ, ఉపాధ్యక్షుడు సతీశ్, బాలాజీ తదితరులున్నారు.

వెనుకబడ్డ విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి

తిర్యాణి, మార్చి11: రానున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకుని చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని రాంబాయి గూడ, కన్నెపల్లి, జిల్లా పరిషత్ పాఠశాలతోపాటు మాణిక్యాపూర్ కేజీబీవీ విద్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం విద్యార్థుల అభ్యాసన సామార్థ్యాలు పరీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఇక్కడ ఆయా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులున్నారు.

నగదు రహిత సేవలపై అవగాహన

కౌటాల, మార్చి 11 : తెలంగాణ గ్రామీణ బ్యాంకు కౌటాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఆర్‌బీఐ అధికారులు నగదురహిత సేవలపై అ వగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న ఆర్‌బీఐ అధికారులు బీఎల్ రాయుడు, హరీశ్ మాట్లాడుతూ, నేటి తరంలో జరుగుతున్న డిజిటల్ మోసాలపై అవగాహన కల్పించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మనకు తెలియని నంబర్ల నుంచి ఫోన్‌లు వచ్చిన, ఓటీపీ మెసేజ్‌లు వచ్చినా స్పందించకుండా జాగ్రత్తలు పడాలన్నారు. కార్యక్రమంలో టీజీబీ మేనేజర్ రమేశ్, ఏపీఎం ముక్తేశ్వర్, సబ్బింది, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

మందమర్రి, మార్చి 11: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీ, విద్యానగర్ కాలనీలలో అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యం స్థావరాలపై మంగళవారం కరీంనగర్ యూనిట్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, మంచిర్యాల సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఆలం పోచయ్య సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఆయా కాలనీల్లో పురాణం రవి, టేకి కనకయ్య, మోటం రాజు నిలువ చేసిన సుమారు 70 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీటీ పోచయ్య తెలిపారు. బియ్యం విలువ సుమారు రూ.2.73 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు ప్రశాంత్, అనిల్ కుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్, మార్చి 11: డీసీఎం వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 71 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు సీసీసీ నస్పూర్‌లో పట్టుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఉపేందర్, సిబ్బందితో కలిసి సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్ వద్ద బియ్యం లోడ్‌తో వెళ్తున్న డీసీఎం వ్యాన్ పట్టుకున్నారు. శ్రీరాంపూర్ అరుణాక్కనగర్‌కు చెందిన పాస్తం శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశారు. డీసీఎం వ్యానులో ఉన్న రూ.2లక్షల 77వేల 680 విలువైన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం డీసీఎం వాహనాన్ని, నిందితున్ని సీసీసీ నస్పూర్ పోలీసులకు అప్పగించారు.

బెజ్జూర్, మార్చి 11 : మండల కేంద్రానికి చెందిన ఎండీ సల్మాన్ వద్ద అక్రమంగా నిల్వ చేసిన 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంగళవారం పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాజ్‌కుమార్, ఆర్ఐ సంతోష్ తెలిపారు.